ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
సోమవారం | 3 | మార్చి | 2025 | పేజీలు: 4

# నేడు యదావిధిగా ప్రజావాణి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 2, (ప్రజా జ్యోతి) ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మం దిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని నేడు సోమవా రం 3 న యథావిధిగా నిర్వ హించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆది వారం ఒక ప్రకటనలో తెలిపా రు. జిల్లాలో ని వివిధ గ్రామాల ప్రజలు యదావిధిగా తమ అర్జీ లను సమర్పించు కోవచ్చని పే ర్కొన్నారు.

# స్ఫూర్తి ప్రదాత

# దుద్దిల్ల శ్రీపాద రావు




## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## ఘనంగా శ్రీపాదరావుజయంతి

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 2, (ప్రజా జ్యోతి)** దుద్ధిల్ల శ్రీపాదరావు ఆంధ్రప్రదేశ్ మాజీ అసెంబ్లీ స్పీకర్ జయం తి వేడుకలను అధికారికంగా ఆదిలాబాద్ లో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సమావేశ మం దిరంలో శ్రీపాదరావు చిత్రపటా నికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు మా ర్చి 2 న తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం అధికారికంగా జరపాలని 2024 ఫిబ్రవరి 25 న నిర్ణయించిందన్నారు. 2025 మార్చి, 2 న అధికారికంగా రెండవ సారి శ్రీపాదరావు జయంతి యువ జనాభివృద్ధి శాఖ ఆధ్వర్యం లో నిర్వహించడం జరుగు తుందని అన్నారు. ఈ కార్య క్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. దీనికి ముందుగా ..మిగతా 2లో





### హెూరాహెూరీగా జరిగిన

### త్రిముఖ ఎమ్మెల్సీ ఎన్నికల పోరులో

# గెలుపు ఎవరిదో?

బ్యాలెట్ బాక్సులో నిక్షిప్తమై ఉన్న అభ్యర్థి భవితవ్యం

ఆత్మవిశ్వాసంలో బిజెపి, కాం గ్రెస్ అభ్యర్థులు

అదే భరోసాలో బిఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరి కృష్ణ

భవితవ్యం తేలేది నేడే

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 2, (ప్రజా జ్యోతి)** ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసా యి. ఇక ఉత్తర్వులు వెలువ డాల్సిఉంది. ఓట్ల లెక్కింపు తేదీ దగ్గర పడుతున్న కొలది ఆదిలాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థు ల లో ఉత్కంఠ నెలకొంది. అంతే కాదు ఓటర్ల లో సైతం ఉత్కంఠ నెలకొంది. పోరా హెూరిగా జరిగిన త్రిముకపూర్లో గెలుపే వారితో అన్న ఉత్కంఠ నెలకొంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ కి పోటీపడిన బిజెపి మద్దతుదారుడైన అంజిరెడ్డి కాంగ్రెస్ మద్దతుదారుడైన నరేందర్ రెడ్డి లు గెలుపు ధీమా వ్యక్తం చేస్తుండగా అదే తరహాలో ..మిగతా 4లో

# వీడలేక వీడ్కోలు

## విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి

## శ్రీ నాగభూషణ పాఠశాల చైర్మన్ మూడ వేణుగుప్త




**బాసర మార్చి 2 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా బాసర మండలంలోని శ్రీ నాగభూషణ విద్యాలయంలో శనివారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని,విద్యార్థులు నృత్యాలు,సాంస్కృతిక కార్యక్రమాలు,ఆట పాటలతో అలరించారు. అనంతరం వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు,మెడల్స్ అందజేశారు. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించడం,పరీక్ష విధానం, మెళకువలపై హెచ్ ఎం. బాబురావు పటేల్ తో పాటు ఉపాధ్యాయులు,స్థానిక ప్రజాప్రతినిధులు ..మిగతా 2లో



# వీడలేక వీడ్కోలు

**మొదటి పేజీ తరువాయి...**

విద్యార్థులకు అవగాహన కల్పించారు. పదో తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ఆటపాటల నృత్యాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి అతిథిగా పాఠశాల చైర్మన్. మూడ వేణు గుప్త హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో వాసవి కన్యక పరమేశ్వరి చారిటబుల్ ట్రస్ట్ ఇన్చార్జ్ గాదె సంతోష్ గణేష్ ఉపాధ్యాయులు వైస్ ప్రిన్సిపాల్ సులోచన మహేష్ శరత్ గోపాల్ కిషన్ రాజేశ్వర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కొలతల ప్రకారంగా పనులు చేయాలి

### టెక్నికల్ అసిస్టెంట్ గులాబ్ సింగ్

**జైనూర్, మార్చి 2 (ప్రజా జ్యోతి)** ఉపాధి హామీ పనుల్లో కొలతల ప్రకారంగా పనులు చేయాలని ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ గులాబ్ సింగ్ కోరారు. ఆయన ఆదివారం మండలంలోని మార్లవాయిలు జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. కూలీలకు ఫీల్డ్ కు అసిస్టెంట్, మెట్టుకు తగు సూచనలు ఇచ్చారు కందకాల నీటి మలుపు పనులు కొలతల ప్రకారంగా చేయాలని లేకుంటే సామాజిక తనిఖీలు ఇబ్బందులు అవుతాయని ఆయన పేర్కొన్నారు. చేసిన పనుల ప్రకారంగా రికార్డులు అవుతాయని ఆయన పేర్కొన్నారు. కూలీలు పనులు సక్రమంగా చేయాలని కూలీ డబ్బులు చెల్లింపులు ఇబ్బందులకు కలగకుండా ఫీల్డ్ అసిస్టెంట్లు తాము కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, మెట్లు కూలీలు పాల్గొన్నారు

# ఘనంగా భీమన్న జాతర







**బోథ్, మార్చ్ 2 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలం లోని నారాయణపూర్ గ్రామ సమీపంలో ఆదివారం ధన్నూర్ భీమన్న జాతర ను ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచే కాకుండా మండలం లోని పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భీమన్నను దర్శించుకుని మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని భీమన్న కు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ దేవుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో పాడి పంటలతో కళకళలాడుతూ ఆనందంగా జీవనం సాగించాలని భగవంతుణ్ణి కోరుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఇదివరకే నాలుగు లక్షల రూపాయలతో షెడ్డు నిర్మించామని, సంవత్సరం ముగిసేనాటికి ఆలయ నిర్మాణా అభివృద్ధి కి తనవంతు సహాయసహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్ఫూర్తి ప్రదాత దుద్దిల్ల శ్రీపాద రావు

**మొదటి పేజీ తరువాయి...**


చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీపాదరావు మార్చి 2, 1935న జయశంకర్ భూపాలపల్లి జిల్లా ధన్వాడలో జన్మించారని, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ గా పని చేశార న్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో శాసనసభకు వన్నె తెచ్చిన స్వర్గీయ నేత శ్రీపాదరావు న్యాయవాదిగా ప్రజలకు మం చి సేవలు అందించారని, ఆ యన రాజకీయ ప్రస్థానంలో మొదటిగా సర్పంచ్ గా రెండు సార్లు ఎన్నికై తదుపరి మహాదే వపూర్ సమితి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారని, 1984 ఎన్నిక ల్లో మొదటి సారి మంథని నుం చి శాసన సభ్యులుగా పోటీ చేసి విజయం సాధించి 3 సా ర్లు శాసన సభ్యునిగా ఎన్నికైన ట్లు తెలిపారు. 1994 లో ఓట మి పాలు అయినప్పటికీ ప్రజ ల మధ్యనే ఉంటూ ఎన్నో సేవ లు అందించడం అలాగే 1999 ఏప్రిల్ 13 న మహా దేవ పూర్ మండలం అన్నారం వెళ్లి వచ్చే అటవీ మార్గంలో ఆయన మృ త్యువాత పడ్డారని అన్నారు. ఆ మహనీయుని గురించి విద్యా ర్థులు తెలుసుకోవాలని, శ్రీ పా దరావు జీవితం నేటి తరానికి ఆదర్శమనీ, స్పీకర్ గా అసెంబ్లీ ని నడిపించిన తీరు ఎప్పటికి మరువలేనిది అని, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తన సేవ లను



కొనియాడారు. ఈ కార్య క్రమం లో ఉపాద్యాయులు, వి ద్యార్థులు ,సూపరింటెండెంట్ శైలజ, పంచ పూల, సి బ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాసర క్షేత్రంలో భక్తజన సందడి





### అక్షరాభ్యాస పూజల కోసం క్యూ లైన్ లో బారులు తీరిన భక్తులు

**బాసర మార్చి 2 (ప్రజా జ్యోతి)** బాసర ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చదువుల తల్లి కొలువైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి సన్నిధిలో భక్తుల సందోహం నెల కొంది. తెలుగు రాష్ట్రాల్లో నుండె కాక మహారాష్ట్ర కర్ణాటక నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. సెలవు దినం ఆదివారం కలిసి రావడంతో భక్తులు పోటెత్తారు. పవిత్రమైన గోదావరి నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి నది తీరాన గల శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు చిన్నారుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు అర్చకులు ఉదయం నుండి భక్తులు అమ్మవారి అక్షరాభ్యాస దర్శన పూజలకు క్యూలైన్లో బారులు తీరారు. అమ్మవారి దర్శనానికి రెండు గంటల సమయం పట్టడంతో భక్తులు చిన్నారులు . అక్షరాభ్యాస పూజల కోసం గంటకు పైగా సమయం పట్టింది. వేల సంఖ్యలో వచ్చిన భక్తులకు క్యూలైన్లలో మంచినీరు అందించారు అమ్మవారి చెంత దుర్గాబాయి దేశ్ముఖ హాస్పిటల్ హృదయ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ వరుణ్ రెడ్డి కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. వీరి కుమారునికి ఆలయ ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారిచే అక్షరాభ్యాస పూజలు జరిపించారు. అక్షరాభ్యాస పూజలు జరిపిస్తే చిన్నారులు ఉన్నత విద్యావంతులు అవుతారని భక్తులను దీంతో వేల సంఖ్యలో భక్తులు తమ చిన్నారులకు ఆలయ సన్నిధిలోని అక్షరాభ్యాస మండపాలలో వేద మంత్రోచ్చారణలతో అక్షరాభ్యాస పూజలు జరిపించి అమ్మ వాళ్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి అన్నదాన సత్రంలో భక్తులు అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

# పాత కొత్త తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలి: ఆత్రం సుగుణక్క





**జైనూర్ మార్చ్ 02 (ప్రజా జ్యోతి)** కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా నియోజకవర్గంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేలా చూడాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు.జైనూర్ మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పాత కొత్త తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పని చేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.సమావేశంలో పలు గ్రామాల కార్యకర్తలు పాల్గొని గ్రామాలలో జరిగిన అభివృద్ధితోపాటు వివిధ సమస్యల గురించి సుగుణక్కకు వివరించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై సుగుణక్క పార్టీ శ్రేణులతో చర్చించారు.సమస్యలను పరిష్కరించేందుకు అందరం కృషి చేద్దామన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను లబ్ధిదారులకు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాత్,మండల అధ్యక్షుడు ముఖీద్, మాజీ వైస్ ఎంపిపిలు పాల్గొన్నారు

# శివకృష్ణ ఇంటిపై దాడికి యత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోండి

## నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు



**ప్రజాజ్యోతి మార్చి 2(చెన్నూరు)** బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివకృష్ణ ఇంటిపై దాడికి యత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివారం రోజున మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన బీజేపీ నాయకులు చెన్నూరు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. ఇటీవలే చెన్నూరు మండలం కత్తరసాలలో శివరాత్రి సందర్భంగా జాతర నిర్వహిస్తున్న క్రమంలో కొందరు వ్యక్తులు జూదం ఆడడం చూసి పవిత్రమైన స్థలంలో ఇటువంటి కార్యక్రమాలు చేయవద్దని పోలీసులకు ఫిర్యాదు చేసి కార్యక్రమాలు నిలిపివేయించినందుకు బీజేవైఎం రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు శివకృష్ణ ఇంటి పైకి కొందరు వ్యక్తులు వచ్చి దాడి చేయడానికి ప్రయత్నించారని, అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవలని వెంకటేశ్వర్ గౌడ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల బీజేపీ పార్టీ కఠినంగా వ్యవహరిస్తుందని, కత్తరశాల ఉత్సవాల్లో అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కూడా బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివకృష్ణ పార్టీ నిబంధనల ప్రకారమే పిర్యాదు చేసాడని, అలాంటి వ్యక్తికి తాము ఎప్పుడు అండగా ఉంటామని, ఇలాంటి అక్రమాలు అరికట్టే చర్యలు పోలీసులు తీసుకోవాలని, బీజేపీ నాయకులు కార్యకర్తలు ఎంతో సోదరభావంతో చట్టానికి నిబద్ధులమై సహనంతో ఉంటున్నామే కానీ చేతకాక కాదని, ఇటువంటి బెదిరింపులకు భయపడేది లేదని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కన్వీనర్ ఆకుల రమేష్, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు

## మాజీ ఎమ్మెల్యే అత్రం సక్కు



**జైనూర్ మార్చ్ 02 (ప్రజా జ్యోతి)** కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా నియోజకవర్గ తాజా మాజీ ఎమ్మెల్యే ఆత్రంసక్కు గారి జన్మదిన వేడుకలను ఆదివారం జైనూర్ లో కాంగ్రెస్ నాయకులు, ఆత్రం సక్కు యూత్ ఫోర్స్ అభిమానులు ఘనంగా జరుపు కున్నారు .కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో అదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా లోని కుమరంభీం ఫర్టిలైజర్ దుకాణం ముందు ఆత్రంసక్కు యూత్ ఫోర్స్ అభిమానులు కేక్ కట్ చేసి జన్మదిన పురస్కరించుకొని చలివేంద్రం ప్రారంభించారు. అనంతరం మండలంలోని పోచంలొద్ది కస్తూర్బాగాంధీ విద్యాలయంలో చదువుతున్న 150 మంది ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం, పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్ష సామాగ్రి అందేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్ గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకొని లక్ష్య సాధనకై కృషి చేయాలని కోరారు. తల్లితండ్రుల ఆశయాలను వమ్ము చేయకుండా ఉన్నత చదువులు చదివి సమాజంలో ప్రయోజకులుగా ఎదుగాలని సూచించారు. పరీక్షలు ప్రశాంతంగా రాసి మంచి మార్కులు సాధించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ ముఖీధ్, మాజీ వైస్ ఎంపీపీ లు లక్ష్మణ్, షేక్ రషీద్, కో అప్షన్ సభ్యుడు ఫేరోజ్ ఖాన్, సీనియర్ నాయకులు మెస్రం ఆంబాజీ, మాజీ సర్పంచ్లు కనక ప్రతిభ , రాథోడ్ రాందాస్, కనక గంగారాం, కొట్నాక దౌలత్ రావు, ఆత్రందత్తు, పెందోర్ లచ్చు, పెందోర్ ప్రకాష్, పెందర్ లాలాషా, జన్నవార్ పవన్, సుద్దాల శ్రీను, మహేష్, ఆనంద్, హైదర్,మెస్రం శేకు, మెస్రం దౌలత్ రావు తదితరులు ఉన్నారు.

## ఏజెన్సీలో అక్రమంగా నిర్వహించే

# పాఠశాలలపైన చర్యలేవి

## ఆదివాసి జెసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కనక యాదవ్ రావు



**జైనూర్, మార్చి 02 (ప్రజా జ్యోతి)** ఏజెన్సీ లో ఆదివాసి హక్కులకు విరుద్దంగా ఇతరులు ప్రైవేటు పాఠశాలలను అక్రమార్గన నడిపిస్తున్నారని ,వీరి పైన చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ ఆధికారుల పర్యవేక్షణ నామాత్రంగా ఉందని ఆదివాసి జేపీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కనక యాదవ రావు అన్నారు ఆయన ఆదివారం ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలలో అడపదాడప కోన్ని కార్యక్రమాలను ప్రైవేటు పాఠశాలల యాజమానులు పాఠశాలలలోకార్యక్రమాలు నిర్వహిస్తున్నారని,అయితే ప్రభుత్వంలోని చాలా శాఖల అధికారులు వెళ్లి పాఠశాలలకు మద్దతుగా మాట్లాడుతున్నారని ఆయన పేర్కొన్నారు. వస్తావని కి ప్రభుత్వపాఠశాలలకు ప్రభుత్వం ఆధికారులు వెళ్లి విధ్యార్థులకు అందుతున్నా మెను ,వారికి ఏలాంటి బోధన జరుగుతుంది,క్రీడలు అదేవిధంగా విధ్య ఇతర అనేక అంశలపైన,అవగాహన కల్పించాలని, అదేవిధంగా ప్రభుత్వ అధికార యంత్రాంగం గ్రామాలలో డ్రాప్ అవుట్ అవుతున్నా విధ్యార్థుల తల్లి దండ్రులకు అవగాహన కల్పించి ప్రభుత్వపాఠశాలలలో చేర్పించాలని పాఠశాలను ఎప్పటికప్పుడు సందర్శించి చూడాలని, కానీ ఇప్పుడు ఈ పరిస్థితి కనబడటం లేదని ఆయన విమర్శించారు,ప్రభుత్వ ఆధికారులు ప్రజలనుండి మెప్పు పోందాలి తప్ప ప్రైవేట్ పాఠశాలల యాజమానుల నుండీ మెప్పు పోందే కార్యక్రమాలకు హజరు అవడం వింతగా అందరికి కనిపిస్తుందని ఆయన విమర్శించారు .ప్రభుత్వ పాఠశాలలలో శిక్షణ పోందిన నిజమైన ఉపాధ్యాయులు ఉన్నారా?ఉచిత విద్యతో ఏంత మంది పేదవిధ్యార్థులకు ఆ పాఠశాలల యాజమాన్యం విధ్యా అందిస్తున్నారు,ఆ పాఠశాలలో ఏలాంటి సౌకర్యాలు ఉన్నాయి,ఫీజులు ఏవిధంగా తీసుకుంటున్నారు ఇవి ఏవి పట్టించుకోకుండ ప్రవేటుపాఠశాలలపైన ఏజెన్సీలో పనిచేసే వివిధ శాఖల అధికారులకు ఏందుకు తెలియడం లేదు,ప్రజాపాలన పేరిటా రాష్ట్రం ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు ఆధికారులు సందర్శించాలని చెబుతున్నా ఏజెన్సీ ప్రాంతమైన జైనూర్ ప్రాంతంలో అందుకు విరుద్ధంగాకోనసాగుతున్నా,ప్రైవేటు పాఠశాలల బగోతలనుఒక్కోక్క పాఠశాల సమాచారని తప్పక సమాజానికి ,ప్రభుత్వనికి తప్పక తెలియజెయాడానికి త్వరలో ఆదివాసి సంఘాల ఐకాస తప్పక ముందుకు వస్తుందని ఆయన పేర్కొన్నారు.

## హోరాహోరీగా జరిగిన త్రిముఖ ఎమ్మెల్సీ ఎన్నికల పోరులో

# గెలుపు ఎవరిదో?

**మొదటి పేజీ తరువాయి...**

బీఎస్పీ బలపరిచిన అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కూడా ధీమా వ్యక్తం చేస్తున్నా రు. గెలుపు తమదే నంటే తమ దంటూ ధీమాతో ఉన్నా రు. ఓటర్లలో పందెంల జోరం దుకుంటుంది. భారతీయ జన తా పార్టీ (బిజెపి)అభ్యర్థులను ఆ పార్టీ అధిష్టానం ముందే ప్రకటించి ప్రచారం చేపట్టగా ఆలస్యం గా కాంగ్రెస్ పార్టీ అ భ్యర్థిని ప్రకటించి రంగంలోకి దింపి ధీటుగా ప్రచారం నిర్వ హించారు. బిజెపి అభ్యర్థికి కేవలం కేంద్ర మంత్రి ఆధ్వర్యం లో ప్రచారం నిర్వహించగా కాం గ్రెస్ పార్టీ తమ మద్దతు దారు డు నరెందర్ రెడ్డి ని గెలిపించా లంటూ నేరుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగంలోకి దిగి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల పో లింగ్ ఘట్టం ముగిసి పోవడం వల్ల అభ్యర్థులు గెలుపు ఓట మి లో అంచనాలులో మునిగి తేలీయాడుతున్నారు. తమదై న రీతిలో తమ అనుచరులతో ప్రత్యేక సర్వేలు చేసుకున్నా రు. అదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్, పట్టభ ద్రుల ఎమ్మెల్సీ స్థానం కోసం హోరా హోరీగా పోరు జరిగిం ది. పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి తనదైన రీతి లో విస్తృతంగా ప్రచారం నిర్వ హించారు. ఉమ్మడి ఆది లాబా ద్ జిల్లాలో పశ్చిమ భాగంలో బిజెపి పార్టీకి నాలుగు ఎమ్మె ల్యే స్థానాలు ఉన్నాయి. ఈ స్థా నాల్లో తమకు మెజారిటీ ఓట్లు వస్తాయని ఆ పార్టీ నేతలు ధీ మాతో ఉన్నారు. ఉమ్మడి ఆ దిలాబాద్ జిల్లాలో ఆదిలాబా ద్, నిర్మల్, ముథోల్, సిర్పూర్, అసెంబ్లీ నియోజక వర్గాల్లో బిజెపి ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అంతేకాకుండా ఈ నాలుగు అసెంబ్లీ నియోజక వర్గాలు కూడా ఆదిలాబాద్ పార్ల మెంటు పరిధిలో ఉండ డం వల్ల పార్లమెంట్ సభ్యుడు కూడా బిజెపికి చెందిన వారు ఉండడం వల్ల ఆ పార్టీ మరింత ధీ మాతో ముందుకు దూసుకు పోయింది. పశ్చిమ జిల్లాలో ఒ కే ఒక స్థానానికి పరిమిత మైన కాంగ్రెస్ పార్టీ సైతం తమదైన రీ తిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్ర చా రంలో దూసుకుపోయింది. పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి నరేందర్ రెడ్డి తనదైన రీతి లో ఎన్నికల ప్రచారం నిర్వహించా రు. పట్ట భద్రులను ఆకట్టు కు నే విధంగా విస్తృత కార్య క్రమా లు నిర్వహించారు. తూర్పు జి ల్లాలో కాంగ్రెస్ పార్టీకి ముగ్గురు ఎమ్మెల్యేలు ఉండడం వల్ల ఆ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి మె జార్టీ ఓట్లు తప్పకుండా వస్తా యన్న ధీమాతో ఉన్న ప్పటికీ పశ్చిమ జిల్లాలో కూడా ఒకే ఒ క ఎమ్మెల్యే ఉన్నప్పటికీ బాధ్య త పూర్తిగా అసెంబ్లీ ని యోజక వర్గాల ఇన్చార్జిలపై నె ట్టివేయ డంతో నియోజకవర్గ ఇన్చార్జీ లు తమదైన రీతిలో ఒక పట్టు దలతో ముందుకు దూ సుకెళ్లా రు. తూర్పు జిల్లాలో బెల్లంప ల్లి, మంచిర్యాల, చెన్నూరు అ సెంబ్లీ నియోజక వర్గంలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ప్రాతి నిధ్యం వహిస్తున్నారు. తమ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పట్ట భద్రులను కలుస్తూ కాంగ్రెస్ పా ర్టీ అభ్యర్థిని గెలిపించాలంటూ అభ్యర్థించారు. ఇటీవల ఆది లాబాద్ లో నిర్వహించిన ఆత్మీ య సమ్మేళన సభకు పెద్ద ఎ త్తున పట్టభద్రులు హాజరయ్యా రు. ఈ సమావేశానికి ఇన్చార్జి మంత్రి సీతక్కతో పాటు ఖానా పూర్ ఎమ్మెల్యే వేద్మ బొజ్జు పటేల్, తో పాటు ఇటీవలే బిఆర్ ఎస్ పార్టీ నుంచి కాంగ్రె స్ పార్టీలో చేరిన మాజీ మం త్రులు పాల్గొన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జీలు తూర్పుప్రాంతంలో ఉన్న కాంగ్రె స్ పార్టీ ఎమ్మెల్యేలు కూడా హాజరయ్యారు. తూర్పు ప్రాం తంలో తప్పకుండా మెజార్టీ ఓ ట్లు సాధిస్తాం అన్న నమ్మకం తో ఆ పార్టీ నేతలు ఉన్నారు. ఈ నమ్మకానికి మరింత ఊత మిచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా ఈ ప్రాంతానికి వచ్చి ప్రచారం నిర్వహించారు. దీం తో కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత ఉత్సాహం వచ్చింది. అయితే పశ్చిమంలో కూడా పట్టు బిగిం చాలన్న పట్టుదలతో ఉత్సా హంగా ముందుకు దూసుకు పోయారు. ఇన్చార్జ్ మంత్రి సీతక్క ఒక సవాల్ గా స్వీకరిం చి పశ్చిమ ప్రాంతంలో విస్తృ తంగా ప్రచారం నిర్వహించా రు. ఓటర్లందరిని ప్రసన్నం చే సుకుంటూ తమదైన రీతిలో ప్ర చారం నిర్వహించారు. నరేంద ర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందుకు దూసుకు పోయారు. ఆదిలా బాద్ అసెంబ్లీ నియోజక వర్గం లో కంది శ్రీనివాసరెడ్డి నేతృ త్వంలో ప్రచారం విస్తృతంగా కొనసాగగా బోథ్ అసెంబ్లీ ని యోజకవర్గంలో ఆడే గజేందర్ తనదైన రీతిలో విస్తృతమైన ప్రచారం నిర్వహించారు.దీంతో పాటుగా ఖానాపూర్ అసెంబ్లీ నియోజక వర్గంలో ఎమ్మెల్యే వేద్మ బొజ్జు పటేల్ తప్పకుండా పట్టభద్రుల ఓట్లు సాధించా లన్న పట్టుదలతో నియోజక వర్గం నుంచి మెజారిటీ ఓట్లు ఇవ్వాలని విస్తృతంగా ప్రచా రం నిర్వహించారు. నిర్మల్ లో కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా అ ధ్యక్షులు శ్రీహరిరావు, ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి వారి నియోజక వర్గాలకి ఇన్చా ర్జిలుగా వ్యవహరిస్తూనే పట్టభ ద్రులందరినీ ఏకం చేస్తూ గెలు పే లక్ష్యంగా ప్రచారం లో దూ సుకుపోయాన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పట్టభద్రు ల ఎమ్మెల్సీ స్థానానికి బిజెపి, కాంగ్రెస్ మధ్య పోటా పోటీగా ప్రచారం కొనసాగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అధికంగా బిజెపి పశ్చిమ జిల్లాలో, తూ ర్పు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ వైపు పట్టభద్రులు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. బిఆర్ఎస్ పార్టీ ఈసారి ఎమ్మెల్సీ అభ్యర్థిని రం గంలోకి దించకపోవడంతో ఆ పార్టీ నాయకుల మద్దతు రెం డు పార్టీ లు కూడా కూడగట్టు కున్నారు. తెలంగాణలో కాంగ్రె స్ ప్రభుత్వం కొనసాగడం వల్ల అభివృద్ధి ఇక కాంగ్రెస్ తోనే సా ధ్యమని భావించి ఆ పార్టీ నేత లు తమదైన రీతిలో హామీల వర్షం గుప్పిస్తూ ఓటర్ల ను ఆక ట్టుకున్నారు. ఇదిలా ఉండగా చీమ జిల్లాలో బీఎస్పీ బలప రిచిన అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కు కూడా బీసీ నినాదం ఎత్తు కోవడంతో యువకులైన పట్టభ ద్రులు మద్దతు తెలిపినట్లు తె లుస్తోంది. ఏది ఏమైనప్పటికీ పోరా హోరీగా ప్రముఖ పోటీ ఏర్పడింది. ఈ త్రిముఖ పోటీ లో గెలుపే వారిది అని ప్రతి ఒక్కరూ ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పట్టభద్రు ల స్థానానికి 69.47% పోలింగ్ నమోదయింది. ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీకి పట్టభద్రులు ఎంతో ఉత్సాహంతో పోలింగ్ లో పా ల్గొన్నారు.

## ఆదివాసి ప్రజలకు పోలీస్ శాఖ

# ఎల్లప్పుడు అండగా ఉంటుంది

### ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్. పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా యువత కు వాలీబాల్ కిట్స్ మరియు టీ షర్ట్స్ పంపిణీ చేసిన ఎఎస్పీ యువత, ప్రజలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, అసాంఘిక శక్తులకు సహకరించవద్దని వెల్లడి





**అసిఫాబాద్ ప్రతినిధి మార్చ్ 02 (ప్రజా జ్యోతి)** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి శ్రీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ ఏఎస్పి చిత్తరంజన్ ఐపీఎస్ గారు ఈరోజు తిర్యాని మండలంలోని మారుమూల ప్రాంతాలైన గోవెన , కుర్సిగూడ , లింగగూడా, నాయకపు గూడ గ్రామాలను సందర్శించారు. గిరిజన ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లపుడూ అండగా ఉంటుందని, వారి సంక్షేమమే పోలీసుల ప్రధాన లక్ష్యం అని ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఎఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్ గారు అన్నారు. పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా యువత కు వాలీబాల్ కిట్లు , టీ షర్ట్ లు పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న శంభురావు అనే బాలుని పరామర్శించి త్వరలో ట్రీట్మెంట్ అయ్యేవిధంగా పోలీస్ శాఖ తరపున చూస్తామని పేర్కొన్నారు. అక్కడ ఉన్న చిన్న పిల్లలతో కాసేపు ముచ్చటించి బిస్కెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎఎస్పీ గారు మాట్లాడుతూ... యువత మరియు ప్రజలు మావోయిస్ట్ ల ప్రలోభాలకు లోనూ కావద్దని, వారికి సహకరించవద్దని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తుల మాయమాటలు నమ్మవద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి, సహకరిస్తారని తెలియజేశారు. ప్రజలకు ఏ సమస్యలు ఉన్న ప్రభుత్వం, పోలీసుల ద్వారా పరిష్కరించుకోవాలని, పేర్కొన్నారు. యువత మావోయిస్ట్ లకు ఆకర్షితులు కావద్దని, ఉన్నత చదువులు చదవాలని పేర్కొన్నారు. యువత ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు , చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. విద్య తోనే అభివృద్ధి సాధ్యం అని, పిల్లలు , యువత ను వారి తల్లితండ్రులు ఉన్నత చదువులు చదివించాలి అని తెలిపారు. విద్య, వైద్యం గురించి సహకారం కోసం పోలీసులను ఎల్లప్పుడు ఆశ్రయించవచ్చని, తమకు పోలీస్ శాఖ తరపున సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. గ్రామం లో నిషేధిత గంజాయి సాగు ను పండించవద్దని అన్నారు. అపరిచిత వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన సిఐ బుద్దె స్వామి, తిర్యాని ఎస్ఐ శ్రీకాంత్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.